

# భూ భారతితో 'రెవెన్యూ'కు కొత్త జీవం



## ప్రభుత్వం అండతో, రాష్ట్ర ఉద్యోగ జేపీసీ చైర్మన్ లచ్చన్న సారధ్యంలో మందడుగేస్తాం..







- టిజీటిప ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ కోట రవికుమార్
- భూ భారతి చట్టం నిబంధనల మేరకు నడుచుకుంటాం...
- వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు : రెవెన్యూ ఎక్స్‌పర్ట్ కే.వెంకటేశ్వరరావు
- విధులు, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎండీ నవాబ్ పాషా
- ఆత్మగౌరవంతో ముందడుగు వెయ్యండి : ఫ్రీలాన్స్ జర్నలిస్టు వనం నగయ్య
- చట్టాలను పుర్తిగా అవపోసన పట్టాలి : మాజీ తహసీల్దార్ అదిరాజు సీతారామ రాజు
- ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

**రెవెన్యూ వ్యవస్థ చరిత్రలో భూ భారతి చట్టం ఒక నూతన అధ్యాయమని పలువురు ప్రముఖులు స్పష్టం చేశారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో... శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం నూతన ఆర్వోఆర్ చట్టం, జీపీవోల విధులు, బాధ్యతలు, అవగాహన అనే అంశంపై గరికె ఉపేంద్ర రావు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం, భద్రాది జిల్లాతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా... టిజిటిప ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, రెవెన్యూ చట్టంపై అనుభవం ఉన్న ప్రముఖులు కె.వెంకటేశ్వరరావు, ఆదిరాజు సీతారామరాజు, సీనియర్ జర్నలిస్ట్ వనం నాగయ్య, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహులు తదితరులు హాజరయ్యారు.**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి మనందరం కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, వారి రాష్ట్ర బృందం, గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు సారధ్యంలో ప్రభుత్వ సూచనల మేరకు, ప్రభుత్వం అండతో భూ భారతి చట్టం విజయ వంతం చేద్దామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అండతో, రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చన్న సారధ్యంలో మందడుగేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం నిబంధనల




మేరకు నడుచుకుంటామని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. గత పాలనలో ఆత్మ గౌరవాన్ని చంపుకుని ప్రజా ప్రభుత్వం పాలనలో రెట్టించిన ఆత్మగౌరవంతో రెవెన్యూ శాఖలోకి వచ్చేందుకు పూర్వ విఆర్వోలు అంతా ఆనందంగా ఉన్నారని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.



ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం నిబంధనల మేరకు పని చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల చైర్మన్ లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉద్యోగలు అంతా ఐక్యంగా కలిసి ప్రభుత్వ లక్ష్యం కోసం పనిచేస్తామని గరికె ఉపేంద్ర రావు తెలిపారు.

జీపీఓలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారని రెవెన్యూ ఎక్స్ పర్ట్ కే. వెంకటేశ్వరరావు అన్నారు. 1954, 55 కాస్రా పహణీలు 1981లో మార్పులు చేశారని వెంకటేశ్వరరావు తెలియజేశారు.

విధులను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు, విశ్రాంత ఎంపీడీఓ ఎండీ నవాబ్ పాషా అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని విధులతో పాటు వ్యక్తిగత ఆరోగ్యాన్ని కుటుంబాన్ని కాపాడుకోవడంలో పూర్వ విఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని నవాబ్ పాషా తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పూర్వ వీఆర్వోలు ఆత్మగౌరవంతో ముందడుగు వేయాలని ఫ్రిలాన్స్ జర్నలిస్ట్ వనం నగయ్య సూచించారు. అవినీతి మరకలు అంటకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గం నిర్దేశాలను పాటించి ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందాలని వనం నాగయ్య సూచించారు. చట్టాలను పూర్తిగా అవపోసన పట్టాలని మాజీ తహసీల్దార్ అదిరాజు సీతారామ రాజు సెమినార్లో తెలియజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ వీఆర్వోలు ఏమాత్రం అనుమానాలకు తావు లేకుండా వ్యవస్థలోకి వచ్చేందుకు ఆప్షన్లు ఇవ్వాలని కోరారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించి చట్టం విజయవంతంగా ముందుకెళ్లేలా ప్రతి ఒక్కరు క్రమశిక్షణగా పని చేయాలని వారు సూచించారు. జిపిఓలుగా గ్రామస్థాయిలో భూ భారతి చట్టంలో ప్రాథమిక క్రియాశీలక అధికారులుగా జిపిఓలు ప్రత్యేకంగా కార్యాచరణతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడంతో జిపిఓలుగా గ్రామస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అసోసియేట్ అధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, మహిళా అధ్యక్షురాలు తాటి ఇందిరమ్మ, కొమరం కృష్ణవేణి, వసంత భాయి, శ్రీవాణి, పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కాక శ్రీను, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కే జానిమియా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ధరావత్ భాస్కర్, రాష్ట్ర నాయకులు వజ్జా రామారావు, కిషోర్, బంక కృష్ణయ్య, వాంకుడోత్ వెంకన్న, మక్కాల శ్రీనివాస్, వివిధ ప్రాంతాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు.








## ఎస్పీ బీ.రోహిత్ రాజ్‌కు ఘన సన్మానం

**శామ్, ఏప్రిల్19(కెరటం ప్రతినిధి)**

బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేడ్కర్ 134 వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుటకు పూర్తి సహాయ సహకారాలు అందించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ఐపిఎస్‌కి అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువ కప్పి గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహూకరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జే.బి.శౌరి, అంబేడ్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ అంబేడ్కర్ సెంటర్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకలని నిర్వహించారని,పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఈ సంధర్భంగా ఎంతో సహకరిస్తూ శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగనీయకుండా ట్రాఫిక్‌ని డైవర్ట్ చేస్తూ వేలాదిగా వచ్చినటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనీయకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందించారని, మూడు రోజుల ముందు నుండే పోలీసు వారు కమిటీ వారిని సమన్వయం చేస్తూ అంబేడ్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరపడానికి ఎంతో సహకరించారని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర బాధ్యులు జేబీ శౌరి, కూసపాటి శ్రీనివాస్ మాదిగ,మధుసూదన్ చిన్ని,మంద హనుమంతు,హై కోర్టు న్యాయవాది యెర్రా కామేష్, సుబ్బారావు నాగేందర్ బుస్సి, చదలవాడ సూరి, మందా సాంబయ్య,గడ్డం రాజశేఖర్, అజ్మీర సురేష్ నాయక్, దాసరి సారథి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం పరిహాసం

- సీఎం రిలీఫ్ ఫండ్ కాజేయాలని చూసిన కేటుగాళ్లు
- వైద్యం చేయకుండా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టి
- ప్రబుద్ధులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరఢా
- రాష్ట్ర వ్యాప్తంగా 28 హాస్పిటల్స్ శాశ్వతంగా మూసివేత
- ఒక్క ఖమ్మంలోనే 10 ప్రయివేటు హాస్పిటల్స్ సీజ్
- అయా హాస్పిటల్స్ యాజామాన్యాలను అరెస్టుకు రంగం సిద్ధం..?
- అక్రమార్కులపై నిఘా ఉంచాలని ప్రభుత్వానికి పలువురి సూచన

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తప్పుడు మార్గంలో... వైద్యం చేయకుండా చేసినట్టుగా దొంగ బిల్లులు సృష్టించి... నాటకాలు ఆడి... ఏకంగా సీఎం రిలీఫ్ ఫండ్ కాజేయాలని చూసిన కేటుగాళ్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరఢా ఝుళిపించింది. అక్రమాలకు పాల్పడిన యాజమాన్యాలకు చెందిన హాస్పిటళ్లు మూసివేస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో... ఖమ్మం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి ఈ మేరకు ఖమ్మంకు చెందిన పది హాస్పటలను సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలు ఎదుర్కొంటూ తాము పత్తి గింజలమని చెప్పుకుంటూ పబ్బం గడిపిన వారి బండారం తేటతెల్లమైంది. కెరటం న్యూస్ తాజా సమాచారం ప్రకారం ఖమ్మం జిల్లాలో పది హాస్పిటల్స్ సిఎంఆర్ ఎఫ్ నిధులు కాజేసిన హాస్పిటల్స్ యాజమాన్యాలను అరెస్టు చేసేందుకు కూడా రంగం సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం.

**అడ్డంగా బుక్కయిన పది హాస్పిటల్స్ వివరాలు...**

చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి నిధులను కాజేసిన వ్యవహారంలో జిల్లాలోని 10 ఆసుపత్రులపై విజిలెన్స్ విభాగం మరియు వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీలు ఆధారంగా హెల్త్ డైరెక్టర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి నుండి ఆ పది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ వెంటనే రద్దుచేసి మూసివేయాలని




వచ్చిన ఆదేశాల మేరకు దిగివ తెలిపిన ఆ పది ఆసుపత్రులకు 1) శ్రీ వినాయక హాస్పిటల్ 2) శ్రీ కర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 3) సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 4) వైష్ణవి హాస్పిటల్ 5) సుజాత హాస్పిటల్ 6) ఆరెంజ్ హాస్పిటల్ 7) న్యూ అమృత హాస్పిటల్ 8) మేఘ శ్రీ హాస్పిట్జల్ 9) డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్ 10) గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లకు ఉత్తర్వులు జారీ చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారులు శనివారం మీడియాకు తెలిపారు.

**ఐఎంఏకు తలవంపులు తెచ్చిన మాయగాళ్ళు**

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఏపీ లోనే ఖమ్మం జిల్లా ఐఎంఎ కు ఒక ప్రతిష్టాత్మమైన, నిజాయితీ కలిగిన వ్యవస్థగా మంచి పేరు ఉంది. ఆధునిక ప్రయివేటు వైద్య రంగంలో హైదరాబాద్ తరువాత ఖమ్మం పేరు ప్రముఖంగా ఉంది. ఎన్నో ఉద్యమాలకు ఎన్నో చారిత్రక పోరాటాలకు సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి కూడా కేంద్ర బిందువుగా ఉన్న ఖమ్మం జిల్లా కు తల వంపులు తెచ్చేలా వ్యవహరించి చెయ్యని వైద్యానికి చేసినట్టుగా ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను మోసం చేసి అడ్డంగా దొరికిపోయిన ఖమ్మంకు చెందిన వివిధ ప్రైవేట్ ఆస్పత్రులు తమ తప్పుడు విధానాలతో మచ్చ తెచ్చారని జిల్లాలో తీవ్రమైన చర్చానియాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 28 హాస్పిటల్స్ సీజ్ చేయగా అందులో 10 ఖమ్మం నగరానికి చెందినవి ఉండటం విశేషం. ఇక్కడ కొందరు వైద్యం ముసుగులో జరుగుతున్న అక్రమ వైద్యానికి నిలువెత్తు నిదర్శనమని చర్చ జరుగుతోంది. కెరటం న్యూస్ కు అందిన తాజా సమాచారం మేరకు ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొని ప్రభుత్వానికి అడ్డంగా దొరికిన మాయగాళ్లు మరో పేరుతో కొత్త ఆసుపత్రులు నిర్మించి సరికొత్తగా వ్యవస్థలు నిర్మాణం చేసే అవకాశాలను ప్రభుత్వం పసిగట్టాలని ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి వారికి హాస్పిటల్స్ ప్రారంభించే అవకాశాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# రజతోత్సవ సభకు ఉప్పెనలా తరలిరావాలి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా వరంగల్ సభ
- కేసీఆర్ పాలనలో పురోగమనం.. కాంగ్రెస్ పాలనలో తిరోగమనం..
- బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగం
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్
- చుంచుపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- వాల్ పోస్టర్ ఆవిష్కరించిన వనమా రాఘవేందర్



**శామ్, ఏప్రిల్ 19(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 27న జరిగే రజతోత్సవ సభకు కార్యకర్తలు ఉప్పెనలా తరలిరావాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా వరంగల్ సభ నిర్వహించబోతున్నామని, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో పురోగమనంలో ఉండేదని, కానీ నేడు కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం తిరోగమనంలో నడుస్తోందని, బిఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాధావత్ శాంతి స్వగృహంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య



అతిథిగా హాజరై రజతోత్సవ సభ వాల్ పోస్టర్‌ను వనమా రాఘవేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ మాట్లాడుతూ.. వరంగల్ సభతో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా ప్రతి కార్యకర్త సభకు హాజరు కావాలని కోరారు. ప్రతి కార్యకర్త 27న జరుగు వరంగల్ సభలో పాల్గొని కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగం అని, ప్రజల మనిషి మన కేసీఆర్ అన్నారు. చుంచుపల్లి మండలం నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు చలో వరంగల్ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, చుంచుపల్లి మండల కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు పెయింటర్ రాజేష్, మాజీ ఉప సర్పంచ్ దుర్గేష్, మండల యూత్ అధ్యక్షులు కన్ని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవతన్, జయరాం, బొమ్మిడి రమాకాంత్, ఓం ప్రకాష్, సదా మోహన్, రవి, పోకల నగేష్, దీపక్, అరవింద్, గడ్డం వెంకటేశ్వర్లు, బంధుగుల శ్రీధర్, పిల్లి కుమార్, రాజేశ్వరరావు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలే నేటి ఆధునిక దేవాలయాలు

**తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**

**శామ్, ఏప్రిల్ 19(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలలే నేటి ఆధునిక దేవాలయాలు అని తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి అన్నారు. 35 వార్డులో కూలీ లైన్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ (వీడ్కోలు) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మునగ సుజాత, హెచ్ఎమ్ గణేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం బండారి మాట్లాడుతూ మీరందరూ కూడా పాఠశాలలో జ్ఞాపకాలను జీవితాంతం వరకు కొనసాగిస్తారని, వీడ్కోలు చెప్పడం అంటే సంతోషము బాధల మిశ్రమ సందర్భం అని చెప్పుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్‌తో సత్కరించారు. నాలుగోవ తరగతి విద్యార్థులు 5వ తరగతి విద్యార్థులకు బహుమతులు అందించారు. పాఠశాలలో ఆటపాట నృత్యాలతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి చందు, సుభాషిని, విజయలక్ష్మి పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

- గంగమ్మ కాలనీలో ఘనంగా పోషణ పక్షం కార్యక్రమం
- పాల్గొన్న సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్ శారదా



**శామ్, ఏప్రిల్ 19(కెరటం ప్రతినిధి)**

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల సెక్టార్ లోని క్రాంతినగర్ అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకు కూరలు, చిరుధాన్యాలు, పండ్లు తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికా హారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టిక ఆహార సరుకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.



**ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నా..**

తాను ఇక్కడికి, రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈ ప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్ని తాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతి నగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఎంతో రుచిగా ఉన్నాయి..

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని
- పాల్వంచ బాపూజీ నగర్‌లో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట సహపంక్తి భోజనం



**శామ్, ఏప్రిల్ 19(కెరటం ప్రతినిధి)**

మార్కెట్‌లో దొరికే 50 రూపాయల కిలో బియ్యంతో సమానమైన సన్న బియ్యం పేదలకు పంపిణీ చేయడంతో పాటు నాణ్యతతో పాటు ఎంతో రుచిగా ఉన్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ, బాపూజీ నగర్‌లో సన్నబియ్యం లబ్ధిదారుడు షేక్ బాబా ఆహ్వానం మేరకు సన్నబియ్యం సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి సాబీర్ పాషా, తహసీల్దార్ వివేక్, మున్సిపల్ కమీషనర్ సుజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ లబ్దిదారులకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, మార్కెట్‌లో దొరికే 50 రూపాయల కిలో బియ్యంతో సమానమైన నాణ్యత మరియు రుచి కలిగి ఉన్నాయని ప్రభుత్వాన్ని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో దొడ్డు బియ్యం తినలేక, మార్కెట్లో సన్నబియ్యం అధిక ధరతో కొనుక్కునేవారని ఇప్పుడు ప్రతి కుటుంబం సంతోషంగా వున్నారని, త్వరలోనే రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ఈ ప్రభుత్వం అన్ని హామీలు నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాదం, పట్టణ కాంగ్రెస్ నాయకులు బానోత్ రాము నాయక్, కొమర్రాజు విజయ్, బట్టు మురళి, లింగ్యా నాయక్,రూరల్ కాంగ్రెస్ నాయకులు ఆవుల మధు, గంధం నరసింహ రావు, సుమన్ నాయక్,బండి నాగరాజు, సాంబయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చు మధు,పవన్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోమిశెట్టి భార్గవ్, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.






# తూము.చౌదరి ఆద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోత్.రాందాస్ నాయక్**

**శామ్, ఏప్రిల్ 19(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి ఆద్వర్యంలో శనివారం జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్.రాందాస్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారని, సూర్యచంద్రులు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాల జీని, డా.బి.ఆర్ అంబేద్కర్ రచించబడిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నంతకాలం ఎవరూ మార్చలేరని చెప్పారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీం, జై సంవిధానం, లక్ష్మీదేవిపల్లి మండల ఇంచార్జీ దళ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి జగన్, ఏనుగుల అర్జున్ రావు,ఎల్లావుల పాపారావు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా,బలరాం నాయక్, బండ వెంకటేశ్వర్లు, ముద్దంగుల శేఖర్, గోలి శ్రీను, ఈశ్వర్, తరాల కుమార్, బుర్ర రామారావు, చంద్రారెడ్డి, ఏనుగుల వెంగళరావు, సతీష్ ఆర్.ఎం.పి, ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**శామ్, ఏప్రిల్ 19(కెరటం ప్రతినిధి)**

ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలు 2025 ఏప్రిల్ 25,26 ,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపధ్యక్షులు రామ్ చరణ్ తెలిపారు. చంద్రుగొండ మండలంలోని హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో 10లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని నిత్యం విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారికరణతో పాటు నూతన సంస్కరణ పేరుతో విద్యారంగంలో తీసుకు వస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులందరినీ ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని వారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు అధునాతన విద్యా విధానం పేరుతో నూతన విద్యా విధానం 20-20 తీసుకొచ్చిందని వారు తెలిపారు.నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ ,గురుకుల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యల పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు ,మేధావులు సామాజికవేత్తలు అందరు కలిసి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ హైస్కూల్ విద్యార్థులు షానున్, రుత్విక, రాధిక, పూర్ణిక, జ్యోష్నశ్రీ పాల్గొన్నారు.